
# రక్షణ కవచం

■ ప్రతాప వెంకట సుబ్బారాయుడు



**అనూష ఆ ఆఫీసులో కొత్తగా జాయిన్ అయింది**

ఆమెది ఓ మోస్తరు అందం కాదు. అందం చందం.. తీర్చిదిద్దినట్టుండే అవయవ సంపద మగాడు ఎలాంటి స్త్రీ తన భార్యగా రావాలని కోరుకుంటాడో అలా ఉంటుంది. ఒక మనిషికి భగవంతుడు అన్నీ ఇవ్వడం వల్ల విధికి కన్నుకుడుతుందేమో? అందుకని అకాల మృత్యువు వచ్చి ఆమె భర్తని ఎగరేసుకు బోయింది. ఆదుకునే వాళ్ళు, అయినవాళ్లు ఎవరూ లేక అదృష్టం కొద్దీ తను చదువుకున్న దవడంతో ఆ సంస్థలో ఉద్యోగం వచ్చి జాయిన్ అయింది.

అవకాశం వచ్చేదాకా మనుషులందరూ మహాత్ములే!

అందమైనది తమ ఆఫీసులో చేరడం, పింక్ కలర్ పీచుమిఠాయిలా తమ మధ్య ఊరిస్తూ తిరగడం వాళ్లలోని మగతనానికి ఆకలిని గుర్తుచేసింది. అందరూ ఆబగా.. చొంగకారుస్తూ అవకాశం కోసం గుంతకాడి నక్కల్లా ఎదురుచూస్తున్నారు. వాళ్లలో బాస్ దగ్గర్నుంచి హెల్పర్ దాకా అందరూ అదే బాపతు. అయితే 'పురుషులందు పుణ్య పురుషులు వేరయా' అని వేమన ఏనాడో చెప్పినట్టు, ఆ సంస్థ మార్కెటింగ్ టీం సూపర్‌వైజర్ మనోజ్ మాత్రం అందరిలాంటి వాడు కాదు. అతనిలో సదాసేవనలు వెల్లివిరుస్తుంటాయి. ఎవరికైనా సహాయం చేయడంలో ముందుంటాడు. అతనికి అనూషను అందరూ 'ఎలా' చూస్తున్నారో తెలుసు. ఏం చేయగలడు? ఒక్కడినంటే ఎదిరించి చక్కదిద్దేవాడు. కాని అందరూ అదే టైపాయే! అందుకే అతను పనిలో అవసరమైనప్పుడు ఆమెకి సహాయ సహకారాలు అందిస్తూ, ఎటువంటి మకిలీ అంటకుండా జాగ్రత్తగా చూస్కునేవాడు.

ఒకనాటి ఉదయం బాస్ మనోజ్‌ను పిలిచి, అతనికి హెడ్డాఫీసుకు ట్రాన్స్‌ఫర్ అయినట్టుగా ఆర్డర్స్ చేతిలో పెట్టాడు. అంతేకాదు వారం రోజుల్లో అక్కడ రిపోర్ట్ చేయాలని కూడా చెప్పాడు.

ఆ విషయం విని అనూష మ్రాన్పడి పోయింది.

విషనాగులు, సింహం, పులిలాంటి క్రూర మృగాలుండే అడవిలో అభయమిచ్చి ఆదుకునే ఋషిపుంగవుడు అవసరార్థం తనను ఒంటరిగా వదిలి ఎక్కడికో వెళ్లిపోతున్నట్టుగా అనిపించి ఒళ్లు జలదరించిందామెకు.

ఆమె బాధ అతనికి తెలుసు. కానీ ఏం చేయగలడు?

ఒకరోజు-

"అనూషగారూ, ఇవాళ సాయంత్రం మనం శ్రీ వేంకటేశ్వరస్వామి గుడిలో కలుద్దాం.. మీరు తప్పకుండా రండి. చాలా మాట్లాడాలి" అన్నాడు.

అనూష ఆశ్చర్యపోయింది. మనోజ్ తనను వేంకటేశ్వరస్వామి గుడిలో కలవమనడం ఏమిటి? ఎందుకు కలవాలనుకుంటున్నాడు? ఆమె మనసు పరిపరి విధాలపోతోంది.

సాయంత్రం శ్రీ వేంకటేశ్వరస్వామి గుడి ప్రాంగణం.

అనూష స్వామి దర్శనం చేసుకుని వచ్చింది. అప్పటికే అక్కడికి వచ్చి మెట్ల మీద ఆమె కోసం ఎదురుచూస్తూ కూర్చున్నాడు మనోజ్.

"అనూషగారూ.. అన్నీ సవ్యంగా ఉన్న వాళ్లకే ఈ లోకం అద్భుతమండీ.. కాస్త తేడా జరిగిందంటే నరక సదృశమే! మనుషుల్లో మానవత్వం భూతద్దం పెట్టి వెతికినా కనిపించదు. మీరు భర్త పోయి ఎంత వేదన అనుభవిస్తున్నారో నాకు తెలుసు. ఇన్నాళ్లు కలిసున్నందుకు ఆయనకు సంబంధించిన ఆ వెచ్చటి.. తియ్యటి.. జ్ఞాపకాలు మిమ్మల్ని అప్పుడప్పుడు స్పృశిస్తూ సేదదీరుస్తుంటాయని నేను అర్థం చేసుకోగలను. భర్త పోతే ఆధారం కోసం మరో పెళ్లి చేసుకునే వాళ్ల గురించి... (తరువాయి 21 పేజీలో)

ఇండియన్ నేవిగేషన్ అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్ సభ్యత్వం మరియు గౌరవ సభ్యునిగా కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియాలో సభ్యత్వం.

ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ నుండి 2013-14కి గాను హెూమీ బాబా మెమోరియల్ అవార్డు భారత ప్రధాని చేతుల మీదుగా అందుకున్నారు.

క్షిపణులు & ఏరోస్పేస్ టెక్నాలజీస్‌లో విశిష్ఠ సేవలందించిన సతీష్ రెడ్డికి రాయల్ ఎరోనాటికల్ సొసైటీ వారి సిల్వర్ మెడల్ లభించింది. గత 100 ఏళ్ళ చరిత్రలో ఈ మెడల్ అందుకున్న తొలి భారతీయుడు సతీష్ రెడ్డి కావడం గర్వకారణం. గతంలో ఈ అవార్డు ఆర్విల్లీ, విల్బర్ రైట్ ప్రముఖ రైట్ బ్రదర్సుగా పిలవబడే వారికి 1909లో ఈ అవార్డు దక్కడం విశేషం.

ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్సు ఇండియా నుండి మోక్షగుండం విశ్వేశ్వరయ్య అవార్డు అందుకున్నారు.

సిస్టమ్స్ సొసైటీ ఇండియా వారి విక్రమ్ అవార్డు అందుకున్నారు.

**శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుంది. అనే సామెతకి ప్రతిరూపం సతీష్ రెడ్డి. డిఆర్‌డిఓ పలు కీలక విభాగాల్లో పనిచేసి, ఆర్‌సిఐ డైరెక్టర్‌గా అత్యున్నత సేవలందించి.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మన్ననలను పొందారు.**

అమెరికాలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్సు మరియు ఇండియాలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్సు సంయుక్తంగా ప్రపంచ వ్యాప్త ఇంజనీర్లకు ఇచ్చే ఉత్తమ ఇంజనీర్ అవార్డుకి ఎంపికయిన తొలి వ్యక్తి, తొలి భారతీయుడు సతీష్ రెడ్డి.

ఇవేకాక నేషనల్ సిస్టమ్స్ గోల్డ్‌మెడల్ డా॥ బైరన్ రాయ్ స్పేస్ సైన్స్ డిజైన్ అవార్డు, రాకెట్ సంబంధిత టెక్నాలజీ అవార్డు, జీవన సాఫల్య పురస్కారం లాంటివి ఎన్నెన్నో సతీష్‌రెడ్డిని వరించాయి.

గౌరవ డాక్టరెట్‌లు ఎమిటీ విశ్వవిద్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ, శాస్త్ర యూనివర్సిటీ, దేశంలో పేరెన్నికగన్న మరెన్నో విశ్వవిద్యాలయాలు రెడ్డికి గౌరవ డాక్టరేటులు ఇచ్చి గౌరవించాయి.

2015 సాక్షి ఎక్సలెన్స్ అవార్డులో తెలుగు పర్సన్ ఆఫ్ ద ఇయర్ అవార్డు అందుకున్నారు.

**చివరగా:**

మనదేశంలో ప్రతి సంవత్సరం చదువు ముగించుకుని బయటికొస్తున్న ఇంజనీర్లు 30 శాతం మన రెండు తెలుగు రాష్ట్రాల నుండే తయారవుతున్నారు. అలాగే అమెరికాకి వెళ్లే వాళ్లలో దేశం మొత్తం మీద చూస్తే రెండు తెలుగు రాష్ట్రాల నుండే 40 శాతం ఇంజనీర్సు ఉన్నారని గణాంకాలు తెలుపుతున్నాయి. యువత ముందుకొచ్చి మనదేశంలోనే తమ నైపుణ్యానికి పదునుబెట్టి ఎన్నో అద్భుతాలు సాధించి తమ కలలను సాకారం చేసుకోవాలంటే, ప్రపంచ దేశాల్లో మేకిన్ ఇండియాగా భారత్‌కు గుర్తింపు తేవాలంటే అది యువత చేతల్లోనే ఉందని అభిప్రాయ పడ్డారీ ఉన్నత శిఖరం.

---

# రక్షణ కవచం (కథ)...

18వ పేజీ తరువాయి

బెంగపడనక్కర్లేదు. వాళ్లు బోల్డ్‌గా ఒక స్టెప్ తీసుకున్నారు గనక. కానీ మీలా భర్తను తలుచుకుని ఈ జన్మకింతే అని సరిపెట్టుకునే వాళ్లంటేనే నాకు జాలి, గౌరవం. అందుకే నేను గుడికి వెళ్లినా వెళ్లకపోయినా మానసికంగా, శారీకంగా అలసిపోయిన వాళ్లకు, వెనకబడిన వాళ్లకు బాసటగా ఉంటాను. ఏ దేవుడు చెప్పినా మానవుల్లో మాధవుడిని చూడమనే కదండి అందుకే అలా!

ఇహ నేను మిమ్మల్ని ఎందుకు పిలిచానంటే? నేను హెడ్డాఫీసుకు వెళ్లిపోతే మిమ్మల్ని మనాఫీసులోని మగాళ్లు ఎంతగానో వేధిస్తారు. ఇప్పటికే వాళ్లు మీ గురించి ఎలా వికృతంగా ఆలోచిస్తారో, అవకాశం కోసం ఎలా పాచికలేస్తున్నారో నాకు తెలుసు. నీవ్వు నా సహెూదరివి నేను ఎక్కడున్నా నిన్ను కాపాడుకోవాలి. కాని నిన్ను నేను నా చెల్లెలుగా పరిచయం చేసినా, నేను వెళ్లాక నిన్ను అల్లరిపెట్టడం మానరు. అందుకని నేను ఒక నిర్ణయం తీసుకున్నాను. ఇదిగో తాళి.. నీ మెళ్లో నువ్వే కట్టుకో. ఇది మాకు మీరు కట్టే రాఖీలాంటిది, నేను నీ భర్తనని లోకానికి చెప్పు. అప్పుడు నీ చుట్టూ రక్షణ కవచమేర్పడుతుంది. మన ఆఫీసుకెలాగూ ఫైవ్ డేస్ వీక్ కాబట్టి నేను నిన్ను కలవడానికి శనివారం పొద్దున్న వచ్చి, ఆదివారం రాత్రి వెళ్లిపోతున్నానని చెప్పు. చెల్లెమ్మా! నాకు తోచిన, నేను నీకు చెయ్యాలనుకున్న మంచి ఇది. ఒప్పుకుంటే ఇప్పుడే ఆపని చేయి.. రేపు ఆఫీసులో స్వీట్లు పంచి విషయం చెప్పేద్దాం. మెడలో మంగళ సూత్రం ఉంటే, నీ జోలికి ఏ గాడిదా రాదు. మన ఇద్దరి మనసులు పరిశుద్ధమైనవి కాబట్టి, ఇది తప్పని నేను అనుకోవడం లేదు. కాదంటే ఈ విషయం ఇక్కడితో మర్చిపోమ్మా.. నేను ఎల్లుండి రాత్రి ఈ ఊరు విడిచి వెళ్లిపోతాను. నిన్నెప్పుడూ మళ్లీ కలవనమ్మా! నువ్వెప్పుడూ జాగ్రత్తగా ఉండాలి. అదే ఈ అన్న కోరిక." అన్నాడు.

ఆమెకి మనోజ్‌లో అభయహస్తం చూపిస్తున్న శ్రీ వేంకటేశ్వరుడు దర్శనమిచ్చాడు. మనసులో మానవత్వ భావముంటే సాక్షాత్తు భగవంతుడే! ఆమె కళ్లలో ఆనందబాష్పాలు. వెంటనే లేచి అతని పాదాలకి దణ్ణం పెట్టింది. అతనిచ్చిన మంగళ సూత్రం కట్టుకుంది.

మరుసటిరోజు.

ఆఫీసులో అందరికీ తమ పెళ్లి విషయం చెప్పాడు మనోజ్.

మనసులో ఈర్ష్యా, అసూయ ద్వేషాలున్నా పెదాలపై నవ్వులు ఎలా పూయించవచ్చో ఆఫీసులోని వాళ్లను చూసి ఇద్దరూ నవ్వుకున్నారు.

'పెళ్లే కావాలంటే.. మనలో మనుషులే లేరా? మగాళ్లే లేరా?' సన్నగా గొణిగాడు జీవానంద్, యాదగిరితో!

'ఇంకెందుకన్నా పెళ్లైనామె గురించి.. మనం మాట్లాడుడు' అంటూ వెళ్లిపోయాడు యాదగిరి.

తనకు రక్షణ కవచం ఏర్పాటుచేసి హెడ్డాఫీసుకు వెళ్లిపోయిన మనోజ్ ఆ తర్వాత ఎప్పుడూ అనూషను కలవలేదు.